గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 12-12-2023**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2023-12-12 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2023-12-13 | 2023-12-14 | 2023-12-15 | 2023-12-16 | 2023-12-17 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 0.0 | 0.0 | 0.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 29.2 | 28.8 | 28.4 | 28.6 | 29.0 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 19.8 | 20.2 | 19.4 | 19.6 | 19.5 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 85 | 87 | 83 | 86 | 82 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 75 | 74 | 69 | 65 | 63 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6 | 6 | 6 | 6 | 6 |
| గాలి దిశ (డిగ్రీ) | 40 | 50 | 60 | 40 | 50 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 3 | 3 | 4 | 4 | 3 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి గరిష్ఠ ఉష్ణోగ్రత 28-29 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 19-20 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వేరుశనగ విత్తే రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్ @ 2 మి.లీ. + 4 మి.లీ. నీరు కిలో విత్తనానికి చొప్పున కలిపి అరగంట నీడలో ఆరబెట్టి, తరువాత విత్తనానికి కార్బండిజెం + మాంకోజెబ్ 3 గ్రా. కిలో విత్తనానికి కలిపి విత్తుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

గత వారం కురిసిన వర్షాలకు రైతులు నేలలో తేమ ఆరిపోక ముందే రబీ పంటలను విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ విత్తుకొనే రైతులు ధరణి, నారాయణి, కె-6, కె-7, కె-8, కదిరి అమరావతి, భీమ, నిత్య హరిత, ధీరజ్, విశిష్ఠ వంటి రకాలను ఎన్నుకొని |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| | ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మీ.లీ. + 4 మీ.లీ. నీరు కిలో విత్తనానికి చొ.న. విత్తనశుద్ధి చేసి ఆ తరువాత టెబుకోనజోల్ 1 గ్రా. కిలో విత్తనానికి చొ.న. కలిపి ఎకరానికి 60-70 కిలోల విత్తనం చొ.న వాడి, చ. మీ. కు 44 మొక్కలు (వరుసల మధ్య 22.5 సెం.మీ., మొక్కల మధ్య 10 సెం.మీ.) ఉండేలా చూడాలి. |
| వరి | • వరి పంట కోసిన తరువాత ఆరని పనలను కుప్పలు వేసేటప్పుడు ఎకరాకు 25 కిలోల ఉప్పును పనల పై చల్లుకుంటూ కుప్ప వేసుకోవడం వలన నష్టాన్ని నివారించుకోవచ్చు. • కోత కోసి పొలంలో వున్న పనలు వర్షానికి తడిచినట్లయితే గింజ మొలవకుండా ఉండడానికి 5 శాతం ఉప్పు ద్రావణాన్ని (50 గ్రా. ఉప్పు/లీటరు నీటికి చొప్పున కలిపి) పనలపై పడే విధంగా పిచికారి చేయాలి. ఒక వేల పొలంలో నీరు నిలిచి ఉన్నట్లయితే పనలను గట్ల పైకి తెచ్చుకొని విడగొట్టి ఉప్పు ద్రావణం చల్లుకోవాలి. వర్షాలు తగ్గి ఎండ రాగానే పనలను తిరగేసి ఎండబెట్టి మార్చుకోవాలి. • రంగు మారి తడిచిన ధాన్యం పచ్చి బియ్యం కంటే ఉప్పుడు బియ్యంగా చేసుకొనే అవకాశం కొంత తగ్గించుకోవచ్చు. • ఒక వేళ వరి పంట పాలు పోసుకొనే దశలో వుండి రెండు మూడు రోజుల కన్నా ఎక్కువగా పంట నీటి మునిగినట్లైతే పిండి పదార్థాలు గింజలలో చేరక బరువు తగ్గి రంగు మారి తద్వారా దిగుబడి మరియు నాణ్యత తగ్గుతాయి. గింజ రంగు మారకుండా ఉండడానికి లీటర్ నీటికి ఒక గ్రాము కార్బండిజెం + మాంకోజెబ్ లేదా ఒక మిల్లి లీటర్ ప్రొపికొనజోల్ మందును పైరుపై పిచికారి చేయాలి. • అధిక వర్షాలు కురిసిన చోట్ల నీటిని పూర్తిగా బయటకు తీసివేసి పంటకు గాలి తగిలేల చేయాలి. అధిక వర్షపు నీటిని తీసివేసిన నారుమడులలో 5 సెంట్ల నారుమడికి ఒక కిలో యూరియా మరియు ఒక కిలో మ్యురేట్ ఆఫ్ పోటాష్ వేసుకోవడం వలన కొత్త ఆకు వచ్చి ఊడ్పులకు అందుతుంది. • అధిక వర్షాలకు నారుమడి దశలో పంట తెగుళ్ల బారిన పడకుండా నీరు పూర్తిగా తీసివేసి మొక్క నిలదొక్కుకున్న తరువాత లీటర్ నీటికి ఒక గ్రాము కార్బండిజెం లేదా రెండు గ్రాముల కార్బండిజెం + మాంకోజెబ్ కలిపినా మిశ్రమం మందు గాను పిచికారి చేయాలి. • పంట ఊడ్చిన వెంటనే మరియు పిలక దశలో ముంపుకు గురైనట్లయితే నీటిని పూర్తిగా బయటకు తీసివేసి తరువవాత పై పాటుగా ఎకరాకు 20 కిలోల యూరియా + 20 కిలోల మ్యురేట్ ఆఫ్ పోటాష్ అధనంగా వేసుకోవాలి. ఈ విధంగా బూస్టర్ డోస్ వేసుకోవడం వలన మొక్క ముంపు ప్రభావం నుండి త్వరగా కోలుకుంటుంది. మొక్క కోలుకున్న తరువాత కుళ్ళు తెగులు రాకుండా లీటర్ నీటికి ఒక గ్రాము కార్బండిజెం కలిపి పిచికారి చేయాలి. |
| కంది | • ప్రస్తుతం మొగ్గ దశలో ఉన్న కందిలో మరుకా కాయ తొలుచు పురుగు నివారణకు వర్షం ఆగిన వారం తరువాత క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. (లేదా) నోవల్యురాన్ 1 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| మినుము | • వర్షం అధికంగా పడిన ప్రాంతాలలో మినుము మరియు పెసరలో ఇనుప ధాతు లోపం కనిపించే అవకాశం వుంది. నివారణకు ఫెర్రాస్ సల్ఫేట్ 5 గ్రా. + నిమ్మ ఉప్పు 0.5 గ్రా. మరియు యూరియా 20 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుతం వేరు కుళ్ళు మరియు ఆకు మచ్చ తెగుళ్ళు ఆశించే అవకాశం వుంది. నివారణగా హెక్సాకోనజోల్ 2 మీ.లీ. (లేదా) ప్రొపికోనజోల్ 1 మీ.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| మొక్కజొన్న | • కోత దశకు చేరువలో వున్న పంట నేలకు ఒరిగిన చోట్ల నీటిని బయటకు పంపి ప్రొపికొనజోల్ 1 మి.లీ. (లేదా) హెక్సాకోనజోల్ 2 మీ.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | మామిడి తోటలలో పూత ఒకే సారి రావడానికి మల్టీ-కె 10 గ్రా./లీ. నీటికి చొ.న 20 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలి. |

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| ఫీల్డ్ బీన్ | ప్రస్తుత వాతావరణం చిక్కుడు జాతి పంటలలో పేను బంక ఆశించడానికి అనుకూలం. నివారణగా డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా./ లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |